RNI No - APTEL/2022/81596

# జనోదయ

కరీంనగర్ బుధవారం 31.12. 2025 సంపుటి : 03 సంచిక : 30 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Wednesday 30.12.2025 Volume: 03 Issue 30 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

### సింగరేణి బకాయిలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

మిరియాల రాజిరెడ్డి 3



# గోప్యతకు ఎసరు



## గుట్టులేనట్లే? అంతా వినుడే

నేర నియంత్రణ కోసమేనా
అమిత్ షా ప్రకటనలో నిజం ఎంత
ఇకపై వ్యక్తి గత గోప్యత ఉండదా?
సెల్ ఫోన్‌లో మీరు ఎవరితో ఏం మాట్లాడారు?
మీకు ఆదాయం ఎక్కడి నుండి ఎంత వస్తుంది?
ఎంత ఖర్చు పెడుతున్నారు? ఏలా ఖర్చు
పెడుతున్నారు? ఏ వాహనంలో ఎక్కడికి ప్రయాణం
చేస్తున్నారు? ఎవరిని కలుస్తున్నారు? ఈ -మేయిల్స్,
ఫొటోలు, ఆడియో, వీడియో, టెక్స్ట్ మెసేజీలు
సమస్త సమాచారం ప్రభుత్వం గుప్పిట్లో

7



### శాసనసభ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌ల నియామకం



బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.. శాసనసభలో, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించారు.

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.. శాసనసభలో, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించారు. శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉప నేతలుగా (డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా) మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. అదేవిధంగా శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిపక్ష ఉప నేతలుగా (డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా) ఎల్ రమణ, పీఎస్ రెడ్డిలను నిర్ణయించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ చీఫ్ పేరుతో పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది.

### అక్రెడిటేషన్ కార్డులు మరో 2నెలలు పొడిగింపు

**హైదరాబాద్, డిసెంబర్ 30**
జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల జారీకి మరో రెండు నెలల సమయం పట్టనున్నది.దీంతో ప్రస్తుత కార్డుల గడువు నుఫిబ్రవరి 28 వరకు అధికారులు పొడిగించారు. అలాగే బస్ పాస్‌ల గడువును కూడా ఫిబ్రవరి చివరివరకు పొడిగించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రస్తుత కార్డులపైనే ఫిబ్రవరి 28వ తేదీ వరకు బస్‌పాస్‌లు జారీ చేయాలని సమాచార, ప్రజాసంబంధాల శాఖ కమిషనర్ మంగళవారం టీజీఆర్‌టీసీ ఎండీకి లేఖ రాశారు.

## యూరియా గోస

### పలుచోట్ల ధర్నాలు.. తోపులాటలు



**హైదరాబాద్, డిసెంబర్ 30 :** యాసంగి సీజన్‌లోనూ యూరియా కోసం రైతులు పడరానిపాట్లు పడుతున్నారు. క్యూలో గంటల తరబడి నిల్చొని పడిగాపులు కాస్తున్నారు. పలుచోట్ల ధర్నాలకు దిగుతున్నారు. ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ముష్టికుంట్ల పీఏసీఎస్ వద్ద యూరియా కోసం సుమారు 300 మంది రైతులు ఒక్కసారిగా రావడంతో తోపులాట జరిగింది. దీంతో పీఏసీఎస్ సిబ్బంది పోలీసులకు సమాచారమిచ్చి కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లిపోయారు. తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, పిండిప్రోలు, జూపెడ రైతులు యూరియా కోసం ఇబ్బందులుపడ్డారు. నాగర్‌కర్నూల్ పీఏసీఎస్ వద్ద ఒక్కో రైతుకు 2 బస్తాలు మాత్రమే ఇచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు. జగిత్యాల జిల్లా నూకపల్లి సహకార సంఘానికి 450 బస్తాల లోడ్ వచ్చిందని తెలుసుకున్న రైతులు ఉద యాన్నే భారీగా తరలివచ్చారు. ఎకరానిక ఒక బస్తా మాత్రమే పంపిణీ చేయడంతో రైతులు నిరాశచెందారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రాజపల్లి జీపీ కార్యాలయం వద్ద పోలీస్ పహారా నడుమ యూరియా పంపిణీ చేశారు.

### ఆందోళన వద్దు : మంత్రి తుమ్మల

**అందుబాటులో 2.15 లక్షల టన్నులు**



**హైదరాబాద్, డిసెంబర్ 30 :** రాష్ట్రంలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని, రైతులు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కేటాయింపులకు అదనంగా కేంద్రం నుంచి యూరి యా వస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం 2.15 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్టు స్పష్టంచేశారు. భయాందోళనతో అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, అవసరం మేరకే రైతులు వినియోగించుకోవాలని సూచిం చారు. యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మారెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శాంతి భద్రతలు అదుపులోనే..

### వార్షిక నివేదిక విడుదల చేసిన తెలంగాణ డీజీపీ



3

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నా యని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు.

# హిందువులు భక్తి మార్గంలో పయనించాలి



**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 30:**

హిందువులందరూ భక్తి మార్గంలో పయనించాలని మంచిర్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రేవెల్లి రాజలింగు అన్నారు. మంచిర్యాల నుండి హనుమాన్ భక్తులు మహాపాదయాత్రగా మహారాష్ట్ర లోని చెప్రాడ హనుమాన్ మందిర్‌కు తరలి వెళ్లడాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం బెల్లంపల్లి మైసమ్మ దేవాలయం వద్ద మాట్లాడారు. మహిళలు నిత్యం చేపడుతున్న పూజల వల్లే సనాతన ధర్మం రక్షింపబడుతుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ కృషి చేస్తుందన్నారు. హిందువులందరినీ ఏకం చేయడానికి, చెప్రాడ మహా పాదయాత్ర తోడ్పడుతుందని చెప్పారు. మహా పాదయాత్ర చీఫ్ పూదరి ప్రభాకర్ మాట్లాడుతూ 23 ఏళ్ల నుండి మంచిర్యాల ప్రాంత భక్తులు పాదయాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. యువతలో దైవచింతన, భక్తి మార్గం పెంపొందించేందుకు మహా పాదయాత్రను ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా పాదయాత్రలో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు పాల్గొనడాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి దమ్మ సదానందం, గో సంరక్షణ ప్రముఖ్ బండారి అశోక్, విశ్వహిందూ పరిషత్ బెల్లంపల్లి అధ్యక్షులు మనోజ్ కుమార్ మారి, సభ్యులు తాడూరి రామన్న, గంగాధర్ గౌడ్, దమ్మటి కిషన్, సందీప్ అగర్వాల్, లక్ష్మీ నారాయణ, మాతృ శక్తి దాసరి మమత, దుర్గా వాహిని దమ్మ మౌనికలతోపాటు పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 30:**

వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, శివాలయంలో గల వెంకటేశ్వర ఆలయం , సుభాష్ నగర్‌లో బాలాజీ ఆలయాలు రద్దీగా మారాయి. ఉదయం నుండే భక్తులు పోటెత్తారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు ఆలయాల్లో కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. బెల్లంపల్లి బస్తిలోని శ్రీరామాంజనేయ ఆలయంలో శ్రీనివాసుని కళ్యాణ వేడుకలను కన్నుల పండుగగా జరిపించారు. భక్తులకు స్వామి వారి దర్శనంతో పాటు తీర్థ ప్రసాదాలను అందించారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం




**జనోదయ, గోదావరిఖని, డిసెంబర్ 30:**

అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గంలో గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరడంతో గౌడ కులస్థుల కుల వృత్తికి అవసరమైన తాటి, ఈత వనాలను పెంచేందుకు మూతపడిన మేడిపల్లి ఓసీపీకి చెందిన 50 ఎకరాల భూమిని ఇవ్వాలని కోరడాన్ని హర్షిస్తూ గోదావరిఖనిలో గౌడ కులస్థులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ...రామగుండం నియోజకవర్గంలోని గౌడ కులస్థులపై ప్రత్యేక దృష్టి సారించడంపై కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెంటే ఉంటామని పేర్కొన్నారు. మేరుగు హన్మంతుగౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, బాలసాని స్వామిగౌడ్, కోట రవిగౌడ్, మంద రమేష్ గౌడ్, గద్దం రవిగౌడ్, సురేందర్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, బండారి రవిగౌడ్, బిందె నాగభూషణం, పొన్నం విజయ్కుమార్ గౌడ్, పొన్నం అంజయ్యగౌడ్, గంగ శ్రీనివాస్ గౌడ్, మూల అశోక్ గౌడ్, తాళ్లపల్లి కృష్ణ, సీహెచ్ శ్రీనివాస్, నేరేళ్ల బాపు గౌడ్, గున్నాల శ్రీధర్, భరత్ గౌడ్, ఆరెల్లి పోషంగౌడ్, గోపగోని మోహన్ గౌడ్, పైడిపెల్లి రాంమూర్తిగౌడ్, ఐరేని చిన్న యాదగిరిగౌడ్, గోపగోని సతీష్ గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్, మునిగాల సంపత్ గౌడ్,జనార్ధన్(లడ్డు), గణగోని భాస్కర్ గౌడ్, సంతోష్ గౌడ్, చినమూల విజయ్ గౌడ్, ఖాజిపల్లి నర్సాగౌడ్,లక్ష్మీ నారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం భూమి పూజ



**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 30:**

బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం మంగళవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కంటే వాడ నగేష్ కుమార్, సర్పంచ్ చిలుముల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గజెల్లి రాజ్ కుమార్, సోమేశ్వర దేవాలయం అధ్యక్షులు పూదరి నగేష్ గౌడ్, విగ్రహ ప్రతిష్టాపన సభ్యులు కళ్యాణం గణేష్, గజల్ రఘు, దాసరి అఖిల్ గౌడ్, రంగ నాగరాజు, కొమ్మెర జనార్ధన్‌తో పాటు వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి, గంగ, అన్నపూర్ణ, రాజన్న, అంజని కుమార్, రంగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హత్నూర ఎస్సైని కలిసిన కాసాల గ్రామ సర్పంచి కోటంల వెంకటేష్

**హత్నూర , జనోదయ డిసెంబర్ 30**




సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ కాసాల గ్రామం నూతన సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డిని కాసాల సర్పంచి కో టంల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి సర్పంచి కోటంల వెంకటేష్ ను ఉప సర్పంచి గంపల కిష్టయ్య ను అభినందించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు పాముల సాగర్ . సుభాష్. కృష్ణ గౌడ్. గంపల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# రాముని గుండాలపై ముక్కోటి ఏకాదశి

**జనోదయ, రామగుండం, డిసెంబర్ 30:**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాముని గుండాల కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో మంగళవారం ద్వీదశాబ్ద ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉదయం భక్తులు స్వామి వారిని ఉత్తర ద్వారా ద్వారా దర్శనం చేసుకున్నారు. నరేష్ అచార్యులు ఆధ్వర్యంలో 7 గురు వేద పండితుల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం అందజేయడం జరిగింది. శ్రీ వారి సేవ కోలాటం సభ్యులు కోలాటలు, భజనలు కీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం యస్. ఐ సంధ్య, ఆలయ కమిటీ సభ్యులు, రవీందర్, మేడి తిరుపతి, కట్కూరి నరేష్ గౌడ్, శివ ప్రసాద్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, గంగాధర్, లింగయ్య మల్లేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింగరేణి బకాయిలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**మిరియాల రాజిరెడ్డి**

**జనోదయ:గోదావరిఖని :** సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలపై ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్ ) అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థకు ఇప్పటివరకు ట్రాన్స్‌కో, జెన్‌కోల నుంచి బొగ్గు అమ్మకాల ద్వారా బకాయిలు రూ. 47 వేల కోట్లకు చేరుకున్నాయని వీటిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే 24 వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకు పోవడంతో సింగరేణి సంస్థ కార్మికులకు జీతాలు చెల్లించడానికి ఓవర్ డ్రాఫ్ట్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనికి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని..ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తీవ్రమైన రాజకీయ జోక్యంతో తమ ఇష్టం వచ్చిన రీతిలో సింగరేణి సొమ్మును వాడుకుంటూ దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు.సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోతున్న.. ఆ విషయంలో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీ యూసీ ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టీ




యూసీలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సింగరేణి నిధుల దుర్వినియోగంపై సంస్థకు రావాల్సిన బకాయిలపై సింగరేణి సంస్థ ద్వారా పూర్తి వివరాలతో కూడిన శ్వేత పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కార్మికులకు సంబంధించిన ఎలాంటి సమస్యలు పరిష్కారం చేయలేదని సింగరేణి సంస్థ నిర్వీర్యం అవుతున్న పట్టించుకోవడంలేదన్నారు. ఇవి చాలదన్నట్లు టీబీ జీకేఎస్ పై నోరు పారేసుకుంటూ విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, నాయకులు నూనె కొమ రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు అదుపులోనే..

## వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ

**హైదరాబాద్, డిసెంబర్ 30:** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు కూడా శాంతి భద్రతలు కాపీ ఎలక్షన్స్ అన్ని నిష్పక్షపాతంగా జరిగేలా కాపాడామని డీజీపీ అన్నారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సెస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శిఖా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల




డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 % పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 % పెరిగాయని అన్నారు. 248 మంది మహిళ హత్యలకు గురయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13% తగ్గిందని, కిడ్నాప్‌లు 10% , వేధింపులు కేసులు 9% తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23% రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు తెలిపారు.ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉంద న్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొన వద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యార్థిని కొట్టిన వార్డెన్ సస్పెండ్

## విచారణ అనంతరం కఠిన చర్యలు క్రిమినల్ కేసు కూడా నమోదు కలెక్టర్ రాహుల్ శర్మ



**జనోదయ, భూపాలపల్లి, డిసెంబరు 30:**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థిని కొట్టిన ఘటనపై వార్డెన్‌ను సస్పెండ్ చేసి పోలీస్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్సి హాస్టల్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖీ అయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ చదువుతున్న హాస్టల్ విద్యార్థిని కొట్టడం చాలా బాధాకరమని, తక్షణమే ఎస్సి అభివృద్ధి అధికారి ద్వారా విచారణ నిర్వహించి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. హాస్టల్‌లో జరిగిన ఈ ఘటనపై ప్రాథమిక విచారణ అనంతరం, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకు వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. బాధ్యురాలిపై శాఖాపరమైన చర్యలే కాకుండా, క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

**మరోసారి జరగకుండా...**

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సంక్షేమ అధికారిని ఈ ఘటనపై ప్రత్యేక విచారణాధికారిగా నియమించామని, ఇప్పటికే హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థినులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించామన్నారు. బాధిత విద్యార్థినికి, హాస్టల్‌లోని ఇతర విద్యార్థినులకు తగిన కౌన్సెలింగ్ ఇచ్చి, వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. హాస్టల్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. విద్యార్థుల భద్రత ప్రథమ ప్రాధాన్యతని, చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్ట పరంగా కఠినంగా శిక్షించబడతారని ఆయన స్పష్టం చేశారు. హాస్టల్‌లో ప్రవేశించిన వ్యక్తి ఎవరు అనేది విచారణ జరుగుతున్నదని, విచారణ నివేదిక రాగానే సంబంధిత వ్యక్తిపై పోలీస్ కేసు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి ఇందిర, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## ఎస్సై వంశీకృష్ణ




**జనోదయ, సంగెం డిసెంబర్ 30:**

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సంగెం మండల ఎస్సై వంశీకృష్ణ అన్నారు. వారు మాట్లాడుతూ మద్యం అతిగా సేవించడం, వాహనాలపై ఓవర్ స్పీడ్‌గా వెళ్లడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటివి చేయరాదన్నారు. యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి ప్రత్యేక తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగులు, పెట్రోలింగ్ విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.




# బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

## పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్

**జనోదయ, వరంగల్ క్రైమ్**

ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందని వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.ఆపరేషన్ స్మైల్ - 12 లో భాగంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల అధికారులు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం అదనపు డీసీపీ ఎన్ రవి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ...బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ ,చైల్డ్ హెల్ప్ లైన్, స్మోప్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు.గత ఆపరేషన్ స్మైల్ ముష్కాన్ కార్యక్రమం ద్వారా 339 బాలలను రెస్క్యూ చేసినామని, 26 ఎఫ్ఐఆర్‌లు, 160 ఐఆర్‌లు నమోదు చేశామని అన్నారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...**

పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు.స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని అన్నారు.కార్యక్రమంలో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోద,ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి ఛైర్పన్‌లు ఉప్పలయ్య, వసుధ, సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్,జిల్లా బాలల పరిరక్షణ అధికారులు ఎస్ ప్రవీణ్ కుమార్, ఎల్ రవికాంత్, ఉమా, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్స్ ఎస్ భాస్కర్, కల్పన, రవికుమార్, ఎస్ఐ సుధాకర్, భాగ్యలక్ష్మి, సముద్దీన్, పీసీ శ్రీనివాస్, రాములు,ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ జన్ను క్రాంతి,షేర్ స్వచ్ఛంద సంస్థ పతినిధులు జమున,డివిజన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.




## నో డ్రింక్... ఓన్లీ ఎంజాయ్ : సిపి



నూతన సంవత్సర వేడుకలను సంతోషాల నడుమ నిర్వహించుకోవాలని, డ్రింక్ చేసి వాహనాలు నడపవద్దని, మాదకద్రవ్యాలు తీసు కోవద్దని వరం గల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. నేడు వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్ ,క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్‌కు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు కాబట్టి ప్రజలు గమనించాలని కోరారు. వేడుకలను అర్ధరాత్రి 12:30 లోపు ముగించుకోవాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### క్రికెట్ లీగ్ టోర్నమెంటులో

# ఎంఎంసిఏ రైడర్స్ గెలుపు

**జనోదయ,బెల్లంపల్లి డిసెంబర్ 30 :**



బెల్లంపల్లి పట్టణంలోని ఏ.ఎం.సీ మైదానంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ టోర్నమెంటులో ఎం.ఎం.సీ.ఏ రైడర్స్ జట్టు గెలుపొందింది. ఫైనల్ పోటీలో ఎం ఎం సి ఏ  రైడర్స్ జట్టు ఎం ఎం సి ఏ బ్లాస్టర్ జట్టును ఓడించింది. 18 ఓవర్ల మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన బ్లాస్టర్స్ జట్టు 16 ఓవర్లలో 93 పరుగులు చేసి ఆల్ అవుట్ కాగా రైడర్స్ జట్టు 16 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా అభి,మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా శ్రీకాంత్ ఎంపిక అయ్యాడు. బెస్ట్ బౌలర్‌గా చందు, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా నవం ఎంపికయ్యారు. విజేతలకు సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు నాతరి స్వామి మాట్లాడుతూ క్రికెట్ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలకు తమ పార్టీ తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య మాట్లాడుతూ బెల్లంపల్లిలో క్రికెట్ అభివృద్ధి కోసం మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ఎంతగానో కృషి చేస్తున్నదని ప్రశంసించారు. ప్రస్తుతం అద్దె స్థలంలో నిర్వహిస్తున్న అకాడమీకి ఎమ్మెల్యేతో సంప్రదించి తగిన ప్రభుత్వ స్థలాన్ని అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో కెరీర్ గ్రూపు చైర్మన్ గడ్డం రాజేష్ గౌడ్ తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్, కో ఆర్డినేటర్ అల్లం వెంకటే శ్వర్లు, ఎస్ జి ఎఫ్ జోనల్ సెక్రెటరీ గోపాల్, ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్,పి.డి బాబురావు, క్రికెట్ అకా డమీ కోచ్ డేవిడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎంపైర్లుగా గౌతం, హరీష్,దుర్గయ్య కామెంటే టర్‌గా దినేష్ వ్యవహరించారు.

## రేచపల్లి సర్పంచ్ గెలుపుతో మొక్కు తీర్చుకున్న బందెల రాజేశ్వరి



**జనోదయ , జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 30**

సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామ సర్పంచ్‌గా బాస మహేష్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన బందెల రాజేశ్వరి రేచపల్లిలోని జగన్నాథ స్వామి దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. గ్రామ అభివృద్ధి నిరంతరం సాగాలని, నూతన సర్పంచ్ పాలనలో రేచపల్లి మరింత ముందుకు వెళ్లాలని ఆమె దేవుడిని ప్రార్థించారు. సర్పంచ్ గెలుపుతో గ్రామ ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

## జైపూర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి  ముక్కోటి ఏకాదశి



**జనోదయ,జైపూర్,డిసెంబర్ 30**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ముక్కోటి ఏకాదశి నీ పురస్కరించుకొని ఉత్తర ద్వారము దర్శనాన్ని ఆలయం కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది. స్వామివారిని దర్శించుకోవడానికి ఉదయం నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. స్వామివారి ఉత్తర ద్వారా దర్శనానికి జైపూర్ మండలని ఆనుకుని ఉన్న గ్రామాల నుండి స్వామివారి  భక్తులు  అధిక సంఖ్యలో దర్శనానికి తరలివచ్చారు. స్వామివారి ఉత్తర ద్వారం దర్శనం ఏర్పాటు చేయడానికి భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్వామివారిని వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించే లాగా ఏర్పాటు చేశారు.

# తండ్రి మరణంలోనూ మానవత్వాన్ని చాటిన జర్నలిస్టు సోదరులు

**జనోదయ, గోదావరిఖని, డిసెంబర్ 30:** తండ్రిని కోల్పోయిన అపార దుఃఖాన్ని గుండెల్లో దాచుకుని జర్నలిస్టులు మామిడి కుమారస్వామి, మామిడి సత్యనారాయణ సోదరులు మహత్తర మానవత్వానికి నిలువెత్తు ప్రతీకలుగా నిలిచారు. కన్నీళ్ల మధ్యనే కన్నుల వెలుగును పంచే సంకల్పంతో ముందుకు వచ్చిన వారు, సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తమ తండ్రి రాయలింగు(72) నేత్రాలను మంగళవారం దానం చేశారు. గోదావరిఖని శాలపల్లిలోని మృతుడి కుమారుడు మామిడి కుమారస్వామి నివాసంలో ఈ నేత్రదాన కార్యక్రమాన్ని సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు ద్వారా విజ యవంతంగా నిర్వహించారు. వారి ఈ పవిత్ర నిర్ణయంతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నిండనుంది. వ్యక్తిగత దుఃఖంలోనూ దానగుణం ఎలా ఉండాలో ఈ సోదరులు సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని పలువురు ప్రశంసించారు. ఇందుకు సహకరించిన మృతుని భార్య లక్ష్మీ తోపాటు వారి కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ కార్యదర్శి, ఎం బీసీ మెంబర్ బాబర్ సలీం పాషా, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ గడ్డం శ్యామ్ కుమార్, కోశాధికారి రాజ్ కుమార్, టీయూడబ్ల్యుజే జిల్లా ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్ పందిళ్ళ శ్యామ్ సుందర్, సీనియర్ పాత్రికేయులు పెద్దపల్లి సత్యం, దుబ్బల శేఖర్, సాగర్, బైరం సతీష్, జక్కం



సత్యనారాయణ, డాక్టర్ సంపత్‌కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ రహీం, మాజీ కార్పొరేటర్లు వెంగల బాపు పద్మ, కృష్ణవేణి,  ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షుడు భూమళ్ళ చందర్, డివిజన్ ఇంచార్జీ ఈదునూరి రవి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి

### పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**జనోదయ,భైంసా,డిసెంబర్ 30:** మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉన్న దేవరకోట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి ఆయన సతీమణి విజయలక్ష్మి దర్శించుకున్నారు.



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల శ్రేయస్సు కొరకు ప్రార్థన చే శారు. ఉదయం 5 గంటల నుంచి స్వామిని దర్శనం కోసం భారీ సంఖ్యలో భక్తులు క్యూ లైన్‌లో వేచి ఉండి స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి విగ్రహాలను అంగరంగ వైభవంగా ఎంతో సుందరీకారంగా అలంక రించినారు. భక్తులు గోవిందా నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు అసౌకర్యం కలగకుండా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, పట్టణ ఎస్ఐ,సిఐ వారి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఖేల్ ఇండియాలో కేజీబీవీ విద్యార్థికి వెండి పతకం

**- కిక్ బాక్సింగ్ విభాగంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన పోటీలో ద్వితీయ విజేతగా నిలిచిన అక్షయ**

**జనోదయ,భైంసా,డిసెంబర్ 30:**

నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎం అక్షయ "ఖేల్ ఇండియా" కిక్ బాక్సింగ్ విభాగంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన పోటీల్లో ద్వితీయ విజేతగా నిలిచి వెండి పతకాన్ని సాధించింది. ఈ విజయంతో పాటు ఆమెకు రూ. 6000 నగదు బహుమతి లభించింది. పతకం సాధించిన అనంతరం విద్యాలయానికి చేరుకున్న అక్షయను తోటి విద్యార్థులు బ్యాండ్ వాయిద్యాలతో ఘనంగా స్వాగతించి,మిఠాయిలు తినిపించారు. అనంతరం సన్మాన సభ ఏర్పాటు చేసి అక్షయ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అపర్ణ మాట్లాడుతూ.... పట్టుదలతో సాధన చేస్తే సాధించలేనిది ఏది లేదని అక్షయ నిరూపించింది అన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు పాల్గొని ముందుండాలని కోరారు.అక్షయ విజయం కేజీబీవీ పాఠశాలకు గొప్ప పేరు తీసుకొచ్చిందన్నారు.



ద్వితీయ పతకం సాధించిన అక్షయను పాఠశాల ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు   పాల్గొన్నారు.

# వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**జనోదయ : మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలోని మున్సిపాలిటీ లలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టి ఈ పోల్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని, మున్సిపల్ కమిషనర్లు తమ వివరాలతో లాగిన్ తీసుకొని వారికి సంబంధించిన మున్సిపల్ ఓటర్లను వార్డుల వారి మ్యాపింగ్ చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేపట్టాలని, ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత నోడల్ అధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలయత్ అలీ, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జనోదయ : మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతిగదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి

**జగిత్యాల :జనోదయ :**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డీవో మధుసూదన్ దంపతులు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్న అధికారులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.వైకుంఠ



# ప్రభుత్వ పాఠశాల ఆడపిల్లల కోసం 'స్నేహిత'

**కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్**




**జనోదయ గంగాధర, డిసెంబర్ 30:**

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆడపిల్లల భద్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'స్నేహిత' కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని గంగాధర మండలంలోని బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించగా, గ్రామ సర్పంచ్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. ఆడపిల్లలు ధైర్యంగా ముందుకు రావాలని, తమ సమస్యలను ఎలాంటి సంకోచం లేకుండా చెప్పుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రకృతిని మహిళలతో పోలుస్తారని, అలాంటి మహిళలను అలాగే ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజం మొత్తానిదేనని తెలిపారు. ఆడపిల్లలకు భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించడమే 'స్నేహిత' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని తొలిసారిగా అటెండ్ అయిన విద్యార్థినులు తమ అనుభవాలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, భవిష్యత్‌లో వారు అన్ని రంగాల్లో రాణించేందుకు ఇది దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

# యూరియా కోసం క్యూలైన్లో రైతుల తిప్పలు



**జనోదయ , భైంసా,డిసెంబర్ 30:**

వానకాల పంటలకు అవసరమైన యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. యూరియా కొరత కారణంగా అందుకు పంటలకు యూరియా వేయలేకపోయారు. దీంతో దిగుబడిపై ప్రభావం చూపింది. తాజాగా యాసంగిలో మొక్కజొన్న, శనగ, గోధుమ సాగుచేసిన రైతులు యూరియా కోసం తిప్పలు పడుతున్నారు. మంగళవారం తానూర్ మండల కేంద్రంలోని సొసైటీ గోదాంకు యూరియా రావడంతో ఉదయం నుండి రైతులు క్యూలో ఉండి తిప్పలు పడుతున్నారు. పై అధికారులు ఇప్పటికైనా స్పందించి రైతులకు తగిన యూరియాను పంపిణీ చేసి రైతుల కష్టాలను తీర్చాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# గోప్యతకు ఎసరు

## గుట్టులేనట్లే? అంతా వినుడే



**నేర నియంత్రణ కోసమేనా**
**అమిత్ షా ప్రకటనలో నిజం ఎంత**
**ఇకపై వ్యక్తి గత గోప్యత ఉండదా?**
**సెల్ ఫోన్‌లో మీరు ఎవరితో ఏం మాట్లాడారు?**
**మీకు ఆదాయం ఎక్కడి నుండి ఎంత వస్తుంది?**
**ఎంత ఖర్చు పెడుతున్నారు? ఏలా ఖర్చు పెడుతున్నారు? ఏ వాహనంలో ఎక్కడికి ప్రయాణం చేస్తున్నారు? ఎవరిని కలుస్తున్నారు? ఈ -మేయిల్స్, ఫొటోలు, ఆడియో, వీడియో, టెక్స్ట్ మెసేజీలు**
**సమస్త సమాచారం ప్రభుత్వం గుప్పిట్లో**





డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

**ఇటీవల** హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన ప్రకటన, దేశంలో డిజిటల్ గోప్యత, పౌర హక్కులు మరియు ప్రభుత్వ పరిధి గురించి ఒక తీవ్రమైన చర్చను రేపింది. నేపథ్యంలో, 'సిరమిక్' (సీఐఆర్ ఎంఐసీ) వంటి పేర్లతో వచ్చిన ఇటువంటి ప్రాజెక్టుల గురించి మీడియా నివేదికలు ఉన్నాయి. ఇవి వివిధ డేటాబేసులను ఒకే ప్లాట్ ఫామ్‌లో కలపడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. మంత్రి ప్రకటన,దాని నేపథ్యం ఒక క్లిష్టమైన, విమర్శనాత్మక విశ్లేషణను, ప్రశ్నించే అవసరాన్ని కలిగించింది.

**అమిత్ షా ప్రకటన యొక్క సారాంశం - ప్రభుత్వ వ్యాఖ్యానం:**

ఇటీవల మీడియాతో వచ్చిన వార్తల ప్రకారం "ఇకపై వ్యక్తి గత గోప్యత ఉండదు. మీ సెల్ ఫోన్‌లో మీరు ఎవరితో ఏం మాట్లాడారు? మీకు ఆదాయం ఎక్కడి నుండి ఎంత వస్తుంది? ఎంత ఖర్చు పెడుతున్నారు? ఏలా ఖర్చు పెడుతున్నారు? ఎక్కడికి ఏ వాహనంలో ప్రయాణం చేస్తున్నారు? ఎవరిని కలుస్తున్నారు? మీరు పంపే లేదా మీకు వచ్చే ఈ - మేయిల్స్, ఫొటోలు, మొదలైన ఆడియో, వీడియో, టెక్స్ట్ మెసేజీలు సమస్త సమాచారాన్ని ప్రభుత్వం తన సిబ్బందితో అధికారికంగా సేకరించి సంబంధించిన అధికారికారులకు పంపుతుంది. అంటే భారత దేశంలో మొత్తం 145 కోట్ల ప్రజలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని ప్రభుత్వం సేకరిస్తుంది. ఇక ఏ విషయం కూడా ఇకపై గోప్యత కలిగి ఉండదు. ఇది రాజ్యాంగ బద్ధంమా, ? చట బద్ధమా? అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ప్రజలు ఇచ్చిన మెజారిటీ హిందూ ఓట్లు ఇప్పుడు మైనార్టీ వర్గాలతో పాటు హిందువులకే ఎసరు పెట్టనుంది. బలమైన ప్రతిపక్షం లేక పోతే ఇలాంటి చట్టాలే పార్లమెంటులో చిన్న పాటి చర్చ,రచ్చా లేకుండానే అన్ని బిల్లులు పాసవుతాయి. " ఈ విషయంపై హోం మంత్రి అమిత్ షా చేసిన ప్రకటన సారాంశం ప్రకారం, సైబర్ మోసాలు, డ్రగ్స్, గంజాయి మొక్కల పెంపకం,వాటితో వ్యాపారం, అత్యాధునిక ఆయుధాల ఉపయోగంతో కూడిన అపరాధాలను తట్టుకోవడానికి,వాటిని అరికట్టేందుకు రాజ్యానికి ఇప్పుడు ఉన్న అధికారులు, చట్టాలు సరిపోవు. ఈ రాజ్యానికి (కేంద్ర ప్రభుత్వానికి విశేష అధికారాలు కావాలి) అందు కోసం ప్రభుత్వం వివిధ ఏజెన్సీల యొక్క డేటాబేసులను - టెలికాం, బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలు, యాత్రా వివరాలు, సోషల్ మీడియా మొదలైన వాటిని - ఒకే ప్లాట్ఫారమ్‌లో ఇంటిగ్రేట్ చేయాలని భావిస్తోంది. అమిత్ షా దీనిని "క్రైమ్ యుగం అంతం చేయడానికి" అవసరమైన నివారణాత్మక చర్యగా ఫ్రేమ్ చేశారు. ఆయన ప్రకారం, ఇది నేరగాళ్లను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటుంది, సామాన్య పౌరుల గోప్యత జోలికి వెళ్ళదు. ప్రభుత్వ పక్షం దీనిని దేశాభిమానం మరియు భద్రతతో ముడిపెట్టి, విమర్శకులను "అపరాధులకు సానుభూతి" కలవారిగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తోంది.

**ఒక విమర్శనాత్మక దృష్టికోణం - ప్రశ్నలు మరియు ఆందోళనలు**

ప్రభుత్వ వ్యాఖ్యానాలు భద్రతా భావనను ముందుంచినా, ఈ ప్రతిపాదన అనేక మూలభూతమైన ప్రశ్నలు మరియు గంభీరమైన ఆందోళనలను రేపుతుంది.

1. రాజ్యాంగ బద్ధత మరియు గోప్యత హక్కు: 2017లో కేంద్ర సర్వోన్నత న్యాయస్థానం, "గోప్యత హక్కు" ప్రాథమిక హక్కుగా గుర్తించడం ఒక ఐక్యికరణ తీర్పు. ఈ హక్కు సంపూర్ణమైనది కాదు, కానీ దానిని హరించడానికి చేసే చర్యలు "యుక్తియుక్తంగా, న్యాయ మైనవి మరియు సమర్థనీయంగా" ఉండాలి. ఇక్కడ ప్రశ్న ఏమిటంటే, 145 కోట్ల మంది ప్రజల డేటాను, వారు నేరస్థులు కాదనే ఊహపై, ఒకే ప్లాట్ఫారమ్‌లో కలపడం ఈ పరీక్షను ఎలా

**సందర్భం**

దాటుతుంది? ప్రతి పౌరుడిని సంభావ్య నేరస్థునిగా చూడడం, "తప్పు చేసే వరకు నిర్దోషి" అనే సిద్ధాంతాన్ని విలోమం చేయడం కాదా?

**2. అధికార దుర్వినియోగం మరియు లక్ష్య సంధానం:**

గత బీజేపీ చరిత్రను చూసినా, ప్రస్తుత ప్రపంచం రాజకీయ ప్రత్యర్థులు, పత్రికలు, నిరసనకారులు, నిర్దిష్ట సామాజిక/మత సమూహాలపై నిఘా దుర్వినియోగం ఉదాహరణలతో నిండి ఉంది. ప్రజలందరి డేటాను ఒక చోట ఉంటే, సంపూర్ణ పారదర్శకత మరియు లెజిస్లేటివ్ పర్యవేక్షణలేని నేపథ్యంలో, అధికారం కేంద్రీకరణ భయంకరమైన ఫలితాలను ఊహించవచ్చు. సుప్రీంకోర్టు నిర్దేశించిన 'యుక్తియుక్తత, న్యాయం' పరీక్షకు తప్పనిసరిగా స్వతంత్ర న్యాయస్థాన పర్యవేక్షణ మరియు స్పష్టమైన డేటా రక్షణ చట్టం ఉండాలి. ప్రస్తుతం, డేటా ప్రైవసీ చట్టం కూడా పూర్తిగా అమలులో లేదు.

**3. పార్లమెంటు చర్చ మరియు ప్రతిపక్ష పాత్ర:**

అమిత్ షా ప్రకటనలోనే ఒక పెద్ద సత్యం దాగి ఉంది: "బలమైన ప్రతిపక్షం లేకపోతే..." నిజానికి, ఈ విధమైన దూరదృష్టి కలిగిన, సాంకేతికంగా సంక్లిష్టమైన విధాన చర్చను, తక్కువ సమయంలో, ప్రతిపక్షం లేని పరిస్థితిలో సమగ్రంగా నిర్వహించడం అసాధ్యం. బిల్లులు 'చిన్న పాటి చర్చలతో' పాసవడం అనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి హానికరం. ఇటువంటి చర్చలు సహజంగానే రాజకీయపరంగా ఛార్జ్ అయి ఉంటాయి, కానీ అవి దేశం యొక్క భవిష్యత్తుకు సంబంధించిన సాధికారతా సమతూకాలను నిర్ణయిస్తాయి.

**4. సాంకేతిక సామర్థ్యం మరియు భద్రతా ప్రమాదాలు:**

145 కోట్ల ప్రజల డేటాను ఒకే ప్లాట్ఫారమ్‌లో ఇముడ్చడం అనేది ప్రపంచంలోనే అతిపెద్ద సాంకేతిక సవాళ్లలో ఒకటి. ఇది ఒకే చోట ఉండే 'హనీపాట్' లాగా పనిచేసి, విదేశీ ఏజెన్సీలు లేదా హ్యాకర్లకు భారీ లక్ష్యంగా మారే ప్రమాదం ఉంది. అంతర్గత దుర్వినియోగం కూడా ఒక పెద్ద ప్రమాదం. సమర్థవంతమైన డేటా భద్రతా చట్రం లేకుండా ఈ ప్రాజెక్ట్ ప్రారంభించడం ప్రజల భద్రతకే ముప్పు వాటిల్ల చేయడమే.

**5. మీడియా యొక్క విధి:** మీడియా ఈ చర్చలో కీలక పాత్ర పోషించాలి. ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నివేదించడంతో పాటు, స్వతంత్ర నిపుణుల, న్యాయవేత్తల, సివిల్ సొసైటీ ప్రతినిధుల అభిప్రాయాలను ప్రశ్నించడం, విశ్లేషించడం మీడియా బాధ్యత. 'సిరమిక్' వంటి ప్రాజెక్టుల గురించి నివేదికలు, 'ఆధారం' దుర్వినియోగం కేసులు, పెగాసస్ వంటి నిఘా వివాదాలు - ఇవన్నీ హెచ్చరిక గంటలే. మీడియా ఈ సంఘటనలను వేరు వేరుగా చూడకుండా, ఒక పెద్ద దృశ్యాన్ని చిత్రీకరించడంపై దృష్టి పెట్టాలి.

**చివరిగా: భద్రత - స్వేచ్ఛ మధ్య సున్నితమైన సమతౌల్యం:**

అమిత్ షా ప్రకటన ఒక అవసరమైన చర్చను ప్రారంభించింది: ఆధునిక సాంకేతికతతో కూడిన అపరాధాలను ఎదుర్కోవడం ఖచ్చితంగా అవసరం. కానీ, పరిష్కారం "సర్వవ్యాప్త నిఘా రాజ్యం" (సర్ లెన్స్ ఆఫ్ స్టేట్ ) కాకూడదు. ప్రజాస్వామ్యంలో, భద్రత కోసం గోప్యతను త్యాగం చేయడం సులభం, కానీ ఆ త్యాగం శాశ్వతమైనది కాకూడదు. అది రాజ్యం చేతిలో దుర్వినియోగం కావచ్చు.సరైన మార్గం ఒక పారదర్శకమైన, చట్టబద్ధమైన, న్యాయస్థానాల ద్వారా పర్యవేక్షించబడే చట్రాన్ని రూపొందించడం. ఇందులో ఈ క్రింది అంశాలు తప్పనిసరిగా ఉండాలి:

**ఇటీవల వచ్చిన వార్తల ప్రకారం "ఇకపై వ్యక్తి గత గోప్యత ఉండదు. మీ సెల్ ఫోన్‌లో మీరు ఎవరితో ఏం మాట్లాడారు? మీకు ఆదాయం ఎక్కడి నుండి ఎంత వస్తుంది? ఎంత ఖర్చు పెడుతున్నారు? ఏలా ఖర్చు పెడుతున్నారు? ఎక్కడికి ఏ వాహనంలో ప్రయాణం చేస్తున్నారు? ఎవరిని కలుస్తున్నారు? మీరు పంపే లేదా మీకు వచ్చే ఈ - మేయిల్స్, ఫొటోలు, మొదలైన ఆడియో, వీడియో, టెక్స్ట్ మెసేజీలు సమస్త సమాచారాన్ని ప్రభుత్వం తన సిబ్బందితో అధికారికంగా సేకరించి సంబంధించిన అధికారికారులకు పంపుతుంది.**

- **స్పష్టమైన చట్టబద్ధత:** ప్రతి డేటా యాక్సెస్‌కు న్యాయస్థాన ఆజ్ఞ లేదా స్వతంత్ర డేటా రక్షణ అధికార సంస్థ ఆమోదం అవసరం.
- **లక్ష్య సంధానం:** డేటా సేకరణ లక్ష్యాత్మకంగా, నిర్దిష్ట అపరాధ ఫిర్యాదులు లేదా తనిఖీల ఆధారంగా మాత్రమే ఉండాలి.
- **పారదర్శకత:** డేటా ఎవరు ఎప్పుడు ఎందుకు యాక్సెస్ చేశారో లాగ్ ఉండాలి మరియు నివేదించబడాలి.
- **గట్టి డేటా భద్రతా చట్టం:** ప్రస్తుత డేటా ప్రైవసీ చట్టాన్ని వెంటనే అమలు చేయడం మరియు సవరించడం.


ప్రభుత్వం "మేము నిర్దోషుల గురించి ఆలోచించము" అని చెప్పినా, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి హక్కుల రక్షణే అత్యంత ముఖ్యమైన 'భద్రత'. సామూహిక నిఘా ద్వారా గోప్యతను నాశనం చేయడం, అపరాధాన్ని నియంత్రించే ప్రయత్నంలో, ప్రజాస్వామ్యాన్ని అనుసరించే ప్రయత్నాన్ని కూడా నాశనం చేయడమే. చర్చ ఇప్పటికీ ప్రారంభమైంది. ఇది పార్లమెంటు, న్యాయవ్యవస్థ, మీడియా మరియు ప్రతి పౌరుడి సమర్థవంతమైన భాగస్వామ్యంతో కొనసాగాలి. ప్రజలు ఇచ్చిన మెజారిటీ వారి అధికారాలను బలోపేతం చేయడానికి మాత్రమే కాకుండా, వారి రాజ్యాంగ బద్ధమైన స్వేచ్ఛా హక్కులను రక్షించడానికి కూడా ఉపయోగించబడాలి, అన్ని హక్కులను రద్దు చేసే ఒకే పెద్ద విపత్తుగా మారకుండా చూసుకోవాలి.

# యముడు వదిలినా.. మేము వదలం : సజ్జనార్

## మద్యం మత్తులో వాహనం నడిపే వారిపై హైదరాబాద్ పోలీసుల కఠిన వైఖరి కొనసాగుతుందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పష్టం

**జనోదయ, హైదరాబాద్, డిసెంబర్ 14:**

జనోదయ హైదరాబాద్ 30:. మద్యం మత్తులో వాహనం నడిపే వారిపై హైదరాబాద్ పోలీసుల కఠిన వైఖరి కొనసాగుతుందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పష్టం చేశారు. 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలను తప్పించుకునేందుకు సందుల్లోకి దూరి, ప్రమాదకర విన్యాసాలతో వాహనాలు నడపడం విజ్ఞత కాదని హెచ్చరించారు. ఈ నిర్లక్ష్యం వల్ల జరిగే ప్రమాదాల్లో ప్రాణాలు పోయేది ఎవరివో చెప్పలేమని ఆయన పేర్కొన్నారు. అది మీ ప్రాణమై ఉండొచ్చు లేదా ఎదుటివారి ప్రాణమై ఉండొచ్చని తెలిపారు. ఎవరు మరణించినా వారి కుటుంబాలకు మిగిలేది జీవితాంతం తీరని శోకమేనని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల క్షేమం కోసం పడే బాధను గుర్తుంచుకోవాలని, ఒక్క క్షణపు అజాగ్రత్తతో వారి జీవితాలను చీకట్లోకి నెట్టవద్దని సీపీ సజ్జనార్ సూచించారు. మద్యం మత్తులో వాహనం నడపడం అంటే మృత్యువును ఆహ్వానించడమేనని హెచ్చరించారు. ఒకవేళ యముడు క్షమించినా.. చట్టం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని ఆయన తేల్చిచెప్పారు. ప్రజల ప్రాణాల విలువ పోలీసులకు తెలుసునని, అందుకే ఈ హెచ్చరిక చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ సందేశం విడుదల చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ విధానం అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.


V.C. Sajjanar, IPS
@SajjanarVC

#Hyderabad Police bole toh — Zero tolerance to drunk driving.

చౌరస్తాలో 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు ఉన్నాయని.. సందుల్లో దూరి, ప్రమాదకర విన్యాసాలతో వాహనాలు నడపడం విజ్ఞత అనిపించుకోదు.

ఆ అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదంలో పోయేది మీ ప్రాణమో, ఎదుటివారి ప్రాణమో ఎవరికెరుక?

ఎవరు మరణించినా.. కన్నవారికి మిగిలేది కడుపుకోతే. మీ క్షేమం కోరే తల్లిదండ్రులకు జీవితాంతం తీరని శోకాన్ని మిగల్చకండి.

మద్యం మత్తులో వాహనం నడపడమంటే.. మృత్యువును ఆహ్వానించడమే. ఒకవేళ యముడు మిమ్మల్ని వదిలేసినా, చట్టం నుంచి మాత్రం తప్పించుకోలేరు.

మీ ప్రాణ విలువ మాకు తెలుసు.. అందుకే ఈ హెచ్చరిక!

- మీ "పోలీస్"



# మంథనిలో రాజకీయ వేడి

- మంథనిలో మీడియా సమావేశం నిర్వహించిన పుట్ట మధుకర్
- అభివృద్ధి హామీల అమలుపై స్పష్టత కోరిన మాజీ ఎమ్మెల్యే
- వ్యక్తిగత వ్యాఖ్యలకు దూరంగా రాజకీయ చర్చలు సాగాలన్న అభిప్రాయం



**జనోదయ,పెద్దపల్లి/మంథని డిసెంబర్ 30:,**

మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వేదికగా మంగళవారం జరిగిన మీడియా సమావేశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ, పాలనలో చెప్పుకుంటున్న ఆశయాలు -వాస్తవ అమలుకు మధ్య ఉన్న అంతరాన్ని ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేశారు. తండ్రి ఆశయాల సాధన కోసమే పనిచేస్తున్నానని చెప్పుకుంటున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ నిజంగా తన తండ్రి శ్రీపాదరావు ఆశయాలకు వారసుడైతే, ఆ ఆశయాలు ఏమిటో స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి, ఇసుక నియంత్రణ, యువతకు ఉపాధి కల్పన వంటి హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు. హామీలు ప్రజా జీవనంతో ముడిపడి ఉంటాయని, అవి నెరవేరినప్పుడే పాలనకు విశ్వసనీయత ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రజా ప్రతినిధులు విమర్శలను సహజంగా స్వీకరించి, వాటికి సమాధానం ఇవ్వడం ప్రజాస్వామ్య బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత వ్యాఖ్యలు, ఆరోపణలకన్నా విషయపరమైన చర్చ అవసరమని స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలకు పైగా ప్రజాక్షేత్రంలో ఉన్న తన అనుభవంతో, రాజ్యాంగ విలువలను ఆధారంగా చేసుకుని ప్రజల పక్షాన తన పోరాటం కొనసాగుతుందని పుట్ట మధూకర్ తెలిపారు.

# ముక్కోటి ఏకాదశి వేళ ఆదివరహా-స్వామి సన్నిధిలో భక్తుల వెల్లువ

- కుటుంబ సమేతంగా దర్శించుకున్న పెద్దపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్.
- ప్రత్యేక పూజలో పాల్గొన్న సూరం వేణుగోపాల్ సిఐ సిఐడి,ఎమ్మార్వో వాసంతి, ఎస్‌బీఐ మేనేజర్లు.
- అతిథులకు శాలువాలతో సత్కరించిన టెంపుల్ ఈవో కాంత రెడ్డి.
- పాల్గొన్న కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్.

**జనోదయ,పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 30:**

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామునుంచే ఆలయ ప్రాంగణం నామస్మరణలు, పూజా కార్యక్రమాలతో మార్మోగగా, పవిత్ర ఉత్తర ద్వార దర్శన ఘడియలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ వాతావరణం అంతా ఆధ్యాత్మిక శోభతో అలరారింది. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొనికేన రవి కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు హైదరాబాద్ సీఐడీకి చెందిన సిఐ సూరం వేణుగోపాల్, కమాన్‌పూర్ ఎమ్మార్వో వాసంతి,ఎస్‌బీఐ మేనేజర్లు ప్రసాద్ రావు,నర్సింగ్ రాజ్,తదితరులు స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో సాగిన ఈ దర్శనాలు ఆలయంలోని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులను టెంపుల్ ఈవో కాంతరెడ్డి ఆత్మీయంగా స్వాగతించారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శాలువాలతో సత్కరించి, అనంతరం స్వామివారి తీర్థ-ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ కూడా పాల్గొని అతిథులకు స్వాగతం పలికారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా జరిగిన ఈ ప్రత్యేక పూజలు, దర్శన కార్యక్రమాలు కమాన్‌పూర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని మరింత పెంచాయి. స్వామివారి దర్శనంతో భక్తులు మనస్ఫూర్తిగా ఆనందాన్ని వ్యక్తం చేయగా, ఆదివరహా స్వామి సన్నిధి భక్తి, విశ్వాసాల ప్రతీకగా నిలిచింది. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీల్లాహ్, హైదరాబాద్, మేడ్చల్ కలెక్టర్లు పాల్గొన్నారు.









# ఎంపీడీవో,ఎంపీఓలను సత్కరించిన కమాన్‌పూర్ సర్పంచ్

జనోదయ, పెద్దపల్లి/కమాన్‌పూర్ డిసెంబర్ 30: కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మంగళవారం కమాన్‌పూర్ ఎంపీడీవో ప్రియాంక,ఎంపీఓ సౌమ్యలను శాలువాలతో సత్కరించారు. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,పారిశుధ్య నిర్వహణ, ప్రజాసేవల అమలుపై ఇరువర్గాలు కొద్దిసేపు చర్చించాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రజాప్రతినిధులు-అధికారుల మధ్య సమన్వయం కీలకమని అభిప్రాయపడుతూ,ఈసహకారం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.



# జనవరి 20న నోటిఫికేషన్?

**జనోదయ, పెద్దపల్లి/కమాన్‌పూర్ డిసెంబర్ 30:**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థలు ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్నాయి. జిల్లాలో ఒక మున్సిపల్ కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 124 వార్డులు ఉండగా, సుమారు 3.26 లక్షల జనాభా ఈ ఎన్నికల ద్వారా తమ స్థానిక పాలన ప్రతినిధులను ఎన్నుకోనుంది.

**□మంథని మున్సిపాలిటీ**

మంథని మున్సిపాలిటీలో మొత్తం 13 వార్డులు ఉన్నాయి. 2011 జనగణన లెక్కల ప్రకారం ఈ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం జనాభా 18,282 కాగా, అందులో ఎస్టీ 208, ఎస్సీ 2,513గా నమోదైంది. చిన్న పట్టణమైనప్పటికీ స్థానిక అభివృద్ధి అంశాలపై ప్రజల్లో ఆసక్తి స్పష్టంగా కనిపిస్తోంది.

**□ పెద్దపల్లి మున్సిపాలిటీ**

జిల్లా కేంద్రంగా ఉన్న పెద్దపల్లి మున్సిపాలిటీలో 36 వార్డులు ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం మొత్తం జనాభా 50,762 కాగా, ఎస్టీ 312, ఎస్సీ 4,527గా ఉంది. వాణిజ్య, సేవా రంగాల విస్తరణతో పట్టణం వేగంగా ఎదుగుతున్న నేపథ్యంలో ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి.

**□రామగుండం మున్సిపల్ కార్పొరేషన్**




జిల్లాలోనే అతిపెద్ద పట్టణ సంస్థ అయిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 60 వార్డులు ఉన్నాయి. 2011 జనగణన ప్రకారం ఇక్కడ మొత్తం జనాభా 2,37,636 కాగా, ఎస్టీ 4,278, ఎస్సీ 50,744గా నమోదైంది. పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన రామగుండంలో మౌలిక వసతులు, పర్యావరణం, ఉపాధి అంశాలు ప్రధాన చర్చాంశాలుగా నిలవనున్నాయి.

**□సుల్తానాబాద్ మున్సిపాలిటీ**

సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు ఉన్నాయి. జనగణన వివరాల ప్రకారం మొత్తం జనాభా 19,772 కాగా, ఎస్టీ 309, ఎస్సీ 2,561గా ఉంది. స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

**□ఎన్నికల ఏర్పాట్లు**

ఈ నాలుగు పట్టణ స్థానిక సంస్థల్లో ఓటరు జాబితాల నవీకరణ, వార్డు వారీ సరిహద్దుల స్పష్టీకరణ, పోలింగ్ స్టేషన్‌ల పునర్వ్యవస్థీకరణ వంటి ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఎన్నికల అధికారులు స్పష్టం చేస్తున్నారు.
స్థానిక పాలనను బలోపేతం చేసే ఈ ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని వారు పిలుపునిస్తున్నారు.

# గంగాధర: గర్షకుర్తి గ్రామ శివారులో పేకాట రాయుళ్ల పట్టివేత

**జనోదయ, గంగాధర డిసెంబర్ 30, 2025:**

గంగాధర మండలం గర్షకుర్తి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. తేదీ 30122025 రాత్రి సుమారు 8 గంటల సమయంలో గర్షకుర్తి గ్రామ శివారులోని మామిడి తోటలో పేకాట జరుగుతున్నట్లు సమాచారం అందడంతో గంగాధర పోలీసులు అక్కడ రైడ్ నిర్వహించగా ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా గర్షకుర్తి గ్రామానికి చెందిన దోస భాస్కర్ (తండ్రి: సుభాష్), చిందం మధు (తండ్రి: రాజేశం), పుల్కం కరుణాకర్ (తండ్రి: పోచయ్య), కంతం శ్రీధర్ (తండ్రి: శంకరయ్య), తాడిజెర్రికి చెందిన బచ్చు తిరుపతి (తండ్రి: రాజయ్య), రాముడి జనార్ధన్ (తండ్రి: చంద్రయ్య), అచ్చంపల్లికి చెందిన రేకుల శ్రీనివాస్ రెడ్డి (తండ్రి: లక్ష్మారెడ్డి)గా గుర్తించారు. వారి వద్ద నుండి పేకాట ముక్కలతో పాటు రూ.14,050 నగదును పోలీసులు స్వాధీనం చేసుకొని ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.





## కరీంనగర్ జిల్లాలో గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

**జనోదయ చొప్పదండి,డిసెంబర్ 30:**

జిల్లాలోని పలు ప్రాంతాల్లో గంజాయి సరఫరాతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ చోరీలకు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం చొప్పదండి పోలీస్‌స్టేషన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ చొప్పదండి మండలానికి చెందిన రామ్‌టైంకి శివప్రసాద్, గోగులకొండ మహేశ్ జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నారు.

చొప్పదండి, కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్, రామడుగు గంగాధర పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం చేసి వాటి నుంచి సుమారు 12 కేజీల కాపర్‌ను చొప్పదండిలోని స్క్రాప్ వ్యాపారి అనుమల్ల మల్లేశంకు అమ్మారు. అలాగే కరీంనగర్ 2 టౌన్ పరిధిలోని శర్మ నగర్లో బైక్ చోరీ చేసి అమ్మారు. సోమవారం ఉదయం ఎస్ఐ నరేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో గుమ్లాపూర్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా టూవీలర్‌పై వెళ్తున్న వీరిని పట్టుకున్నారు.

వారిని చెక్ చేయగా వారి వద్ద సుమారు కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శివప్రసాద్, మహేశ్ జూలపల్లికి చెందిన నేరుమట్ల అజయ్‌తో కలిసి చంద్రాపూర్ నుంచి గంజాయి తీసుకొచ్చి చొప్పదండిలో అమ్ముతున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఏసీపీ తెలిపారు. కేసును ఛేదించిన సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ నరేశ్‌రెడ్డి, ఏఎస్ఐ ఫసియుద్దీన్, కానిస్టేబుళ్లను ఏసీపీ అభినందించి రివార్డులు అందజేశారు.



## అటవీ విస్తీర్ణం లేని జిల్లాలో పులి సంచారం...కరీంనగర్ గ్రామీణంలో కలకలం

**జనోదయ.చొప్పదండి ,డిసెంబర్ 30:**

అటవీ విస్తీర్ణం అత్యంత తక్కువగా ఉన్న జిల్లాలో పులి ఆనవాళ్లు కనిపించడం సంచలనంగా మారింది. కరీంనగర్ గ్రామీణ మండలం బహదూర్‌ఖాన్‌పేట, చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామాల మధ్య ఉన్న పొలాల్లో పులి పాదముద్రలు గుర్తించడంతో గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు. ఈ ప్రాంతం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్‌కు సమీపంలో ఉండటంతో పులి సంచారం జరిగిందన్న వార్త చుట్టుపక్కల గ్రామాల్లోనూ కలకలం రేపింది. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో బహదూర్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి-లలిత దంపతులు, మరో రైతు గణేశ్ ద్విచక్ర వాహనాలపై పొలాల వైపు వెళ్లగా వారి వెంట వచ్చిన కుక్క అకస్మాత్తుగా అరుస్తూ మొక్కజొన్న చేనులోకి పరుగెత్తింది. కొద్ది క్షణాల్లోనే చేనులో నుంచి పులి గాండ్రింపు వినిపించడంతో కుక్క బయటకు పరుగుతీసింది. ఈ ఘటనతో భయాందోళనకు గురైన రైతులు తమ వాహనాలను అక్కడే వదిలేసి ప్రాణాలు కాపాడుకునేందుకు గ్రామంలోకి పరుగులు తీశారు. విషయం గ్రామస్థులకు తెలియగానే వారు వెంటనే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు, అటవీ శాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బండి సంజయ్ ఆదేశాల మేరకు డీఎఫ్‌వో బాలమణి తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. చొప్పదండి పోలీసులకు సమాచారం అందించడంతో వారు కూడా అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. డ్రోన్ కెమెరా సహాయంతో పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టారు. వెదురుగట్ట గ్రామ శివారులోని పొలం గట్లపై అటవీ జంతువు అడుగుజాడలు కనిపించగా, వాటిని పరిశీలించిన అటవీశాఖ అధికారులు మగ పులి సంచరించినట్లు నిర్ధారించారు. ఇదే ప్రాంతంలో బహదూర్‌ఖాన్‌పేట రైతు దుర్గయ్యకు చెందిన ఆవు గాయపడి మృతి చెందడంతో పులి దాడి చేసి ఉండవచ్చని గ్రామస్థులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా బయటకు వెళ్లవద్దని అటవీశాఖ అధికారులు సూచించారు. కరీంనగర్ జిల్లాలో కేవలం 1.5 శాతం మాత్రమే అటవీ విస్తీర్ణం ఉండగా పులి సంచారం ఎలా జరిగిందన్న అంశంపై ప్రజలు విస్తుపోతున్నారు. భద్రతా చర్యలలో భాగంగా డీఎఫ్‌వో ప్రతి గ్రామానికి ఇద్దరి చొప్పున అటవీ సిబ్బందిని వాలంటీర్లుగా నియమించారు. బహదూర్‌ఖాన్‌పేట, చొప్పదండి మండలం వెదురుగట్ట తదితర గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.



## గునూరు గ్రామ ఉపాధి హామీ నిధుల దుర్వినియోగం: మాజీ కార్పొరేటర్‌పై ఆరోపణలు

**జనోదయ కరీంనగర్ డిసెంబర్ 30:**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధుల దుర్వినియోగంపై బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నేత కొలగాని అనిల్ ఫిర్యాదు చేశారు. డిసెంబర్ 29న కరీంనగర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో రెండవ డివిజన్ తీగలగుట్టపల్లికి చెందిన కాంగ్రెస్ నేత కొలగాని అనిల్ జిల్లా కలెక్టర్‌కు రాసిన ఫిర్యాదు లేఖను మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు అందజేశారు. నగునూరు గ్రామ అభివృద్ధి కోసం MGNREGS నిధుల నుండి మంజూరైన రూ.50 లక్షలను గ్రామ ప్రజల సౌకర్యార్థం వినియోగించకుండా, అప్పటి 1వ (ప్రస్తుతం 2వ) డివిజన్ బీజేపీ కార్పొరేటర్‌గా ఉన్న కొలగాని శ్రీనివాస్ తన స్వంత ఫామ్‌హౌజ్ మరియు వ్యవసాయ భూములకు సి.సి. రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు వినియోగించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిధుల దుర్వినియోగానికి పాల్పడిన మాజీ కార్పొరేటర్‌తో పాటు అతనికి సహకరించిన అధికారులు, రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇందుకు సంబంధించిన ఎంబి రికార్డు ఆధారాలను కూడా సమర్పించినట్లు 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలగాని అనిల్ తెలిపారు.



## జిల్లాలో యూరియా కొరత లేదు : కలెక్టర్ పమేలా సత్పతి

**జనోదయ కరీంనగర్ ,డిసెంబర్ 30:**

జిల్లాకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకు 22,368 మెట్రిక్ టన్నుల యూరియా సప్లై అయిందని, ప్రస్తుతం 4,246 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి సేల్ కౌంటర్ వద్ద షామియానా, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాలో రైతులకు ఇబ్బందులు కలిగితే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

## క్షేత్రస్థాయి పర్యటనలో ఒకేషనల్ విద్యార్థులు

- చదువుతోపాటు ఆన్ జాబ్ శిక్షణ
- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భానునాయక్
- ప్రిన్సిపల్ పెరుమాళ్ళ యాదయ్య

**జనోదయ కరీంనగర్ డిసెంబర్ 30:**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధుల దుర్వినియోగంపై బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నేత కొలగాని అనిల్ ఫిర్యాదు చేశారు. డిసెంబర్ 29న కరీంనగర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో రెండవ డివిజన్ తీగలగుట్టపల్లికి చెందిన కాంగ్రెస్ నేత కొలగాని అనిల్ జిల్లా కలెక్టర్‌కు రాసిన ఫిర్యాదు లేఖను మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు అందజేశారు. నగునూరు గ్రామ అభివృద్ధి కోసం MGNREGS నిధుల నుండి మంజూరైన రూ.50 లక్షలను గ్రామ ప్రజల సౌకర్యార్థం వినియోగించకుండా, అప్పటి 1వ (ప్రస్తుతం 2వ) డివిజన్ బీజేపీ కార్పొరేటర్‌గా ఉన్న కొలగాని శ్రీనివాస్ తన స్వంత ఫామ్‌హౌజ్ మరియు వ్యవసాయ భూములకు సి.సి. రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు వినియోగించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిధుల దుర్వినియోగానికి పాల్పడిన మాజీ కార్పొరేటర్‌తో పాటు అతనికి సహకరించిన అధికారులు, రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇందుకు సంబంధించిన ఎంబి రికార్డు ఆధారాలను కూడా సమర్పించినట్లు 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలగాని అనిల్ తెలిపారు.








## శుభాకాంక్షల సందేశాలతో వల: 'డాట్ ఏపీకేఫైల్స్ తో బద్రం

**జనోదయ గోదావరిఖని డిసెంబర్ 30:**

జిల్లాలో ఇటీవల ఓ వ్యక్తి చరవాణికి వ్యాపారంలో పెట్టుబడులను ఆహ్వానిస్తూ సందేశం వచ్చింది. దానికి స్పందించిన బాధితుడు డబ్బులు పంపించాడు. తర్వాత మోసపోయినట్లు గుర్తించి సైబర్ క్రైం పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అప్పటికే క్రిప్టో కరెన్సీలోకి మారిపోవడంతో బాధితుడు డబ్బులు కోల్పోయాడు.

సైబర్ నేరగాళ్లు అనేక రూపాల్లో మోసం చేసేందుకు ఎప్పటికప్పుడు తమ వ్యూహాన్ని మార్చుకొంటున్నారు. అమాయకుల ఖాతాల్లోంచి డబ్బులు కొల్లగొట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఉద్యోగాలు, బ్యాంకులు, యాప్‌ల ద్వారా మోసాలకు పాల్పడ్డ సైబర్ నేరగాళ్లు కొత్త సంవత్సరం శుభాకాంక్షల సందేశాలతో వల విసిరేందుకు సిద్ధమవుతున్నారు. దీని కోసం తప్పుడు(మ్యూల్) ఖాతాలను ప్రారంభించి వాటి ద్వారా మోసాలకు పాల్పడేందుకు సిద్ధమైనట్లు పోలీసు అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వచ్చే సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరగాళ్లు అనేక రూపాల్లో మోసానికి పాల్పడే అవకాశం ఉంటుంది. ప్రజలు కొత్త సంవత్సరంలో అప్రమత్తంగా ఉండాలి. సందేశాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. అపరిచితుల నుంచి వచ్చే సందేశాలకు స్పందించొద్దు. నూతన సంవత్సరంతో పాటు పండగల సమయాల్లో కూడా సందేశాలతో మోసానికి పాల్పడే అవకాశం ఉంది.

**జాగ్రత్తలు..**

- హ్యాపీ న్యూఇయర్ అంటూ వచ్చే తప్పుడు సందేశాల్లో 'డాట్ ఏపీకే' పదం కనిపిస్తే ఎట్టి పరిస్థితుల్లో తెరవొద్దు
- గుర్తు తెలియని వ్యక్తులు సందేశాలు పంపితే అనుమానించాలి
- అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పకూడదు
- మోసపోతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలి
- ఆఫర్ల పేరుతో వచ్చే ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి :సీపీ గౌష్ ఆలం

**జనోదయ కరీంనగర్ డిసెంబర్ 30:**

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం అన్నారు. సోమవారం శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీసు శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహించగా.. విజేత జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడలు అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ మాధవి, ట్రైనీ ఐపీఎస్ సోహన్, సీఐ వెంకట్, ఎస్సై శేఖర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**కరీంనగర్ క్రైమ్**: కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీసులకు సంబంధించిన పలు కీలక కార్యాలయాలను సీపీ గౌష్ ఆలం తనిఖీ చేశారు. కార్యాలయాల నిర్వహణ, రికార్డుల నమోదు భద్రతా విభాగాల పనితీరును ఆయన పర్యవేక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏవో మునిరామయ్య, ఆర్ఐలు రజినీకాంత్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

**భక్తుల రద్దీతో కిటకిటలాడిన వైష్ణవ దేవాలయాలు**

**జనోదయ మందమర్రి డిసెంబర్ 30:**

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, పంచముఖి హనుమాన్ దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంతో పాటు పలు వైష్ణవ దేవాలయాలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఉత్తర ద్వారం గుండా అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారు జాము నుండే శ్రీ హరిని దర్శించుకున్నారు. పట్టణంలోని భక్తులు, మహిళలు అయ్యప్ప స్వాములు, గోవింద మాలదారుల దర్శనాలతో పండుగ వాతావరణం నెలకొంది. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనంకు ప్రజలు క్యూ లైన్ లో వేచి ఉండి, స్వామి వారిని దర్శించు కున్నారు. తెల్లవారు జాము నుండే భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి రాగా, భక్తులతో క్యూ లైన్లు కిక్కిరిసి పోయాయి. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఉత్తర ద్వార దర్శనానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు, ఏరియా సింగరేణి జిఎం ఎన్ రాధా కృష్ణ దంపతులు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించగా, పూజా కార్యక్రమాలలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి దంపతులు పాల్గొని, స్వామి వారిని దర్శించు కున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉత్తర ద్వారం గుండా స్వామి వారి దర్శనం కల్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి



దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి మరాగా క్యూ లైన్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా పోలీసులు, ఎస్ అండ్ పిసి సిబ్బంది, ఆలయ వాలంటీర్లు, సేవా సభ్యులు సమన్వ యంతో సేవలను అం దించారు. భక్తులకు ఎ లాంటి అసౌకర్యం కలగ కుండా దర్శనం సాఫీగా సాగేందుకు నిరంతరం కృషి చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్, మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, సిఐ కే శశిధర్ రెడ్డి దంపతులు, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ దంపతులు, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజ లింగులు స్వామి వారిని దర్శించు కొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చేసిన ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికి, స్వామి వారి ఆశీర్వాదం అందజేశారు. ఈసం దర్భంగా అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా పట్టణ సీఐ కే శశిధర్ రెడ్డి నేతృత్వంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా పట్ట ణంలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో ఉత్తర ద్వార దర్శనా నికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి, స్వామి వారిని దర్శించుకు న్నారు. పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంతో పాటు పలు వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధనగిరి అనంత చార్యులు, నరసింహ చార్యులు, కృష్ణ కాంత్ చార్యులు మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం లభిస్తుందని తెలిపారు.



---

**మహిళా భక్తుల భద్రత కోసం**

## షీ టీమ్ డెకాయ్ ఆపరేషన్‌లు

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 30:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లాలోని ప్రముఖ దేవాలయాల్లో భారీగా మహిళా భక్తులు, బాలికలు తరలివస్తున్న నేపథ్యంలో, మహిళలపై వేధింపులను అరికట్టడానికి రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల షి టీమ్ సిబ్బంది ప్రత్యేక డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయి. దేవాలయ పరిసరాలు,క్యూ లైన్లు, బస్టాండ్లు, పార్కింగ్ స్థలాలు, షాపింగ్ ఏరియాల్లో సివిల్ డ్రెస్‌లో షీ టీమ్ సిబ్బంది మోహరించి, భక్తులతో కలిసిపోయి, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. మహిళా భక్తులపై అసభ్యంగా ప్రవర్తించడం, మొబైల్ ఫోన్లలో ఫోటోలు, వీడియోలు తీయడం, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా షీ టీం సిబ్బంది మాట్లాడుతూ, మహిళలు, యువతులు ఏ విధమైన వేధింపులు ఎదురైన వెంటనే డయల్



100, షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700 ద్వారా సమాచారం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మహిళలు, ఎలాంటి భయం లేకుండా పబ్లిక్ ప్రదేశాల్లో స్వేచ్ఛగా తిరగగల రక్షణ వాతావరణం కల్పించడం రామగుండం కమీషనరేట్ పోలీస్ పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

---

**విద్యార్థుల్లో**

## సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యం



**గాయత్రి విద్యాలయ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్**

**జనోదయ,మునగాల: డిసెంబర్ 30**

స్థానిక మండల కేంద్రంలోని శ్రీ సాయి గాయత్రి విద్యాలయం స్కూల్ విద్యార్థులతో, హుజూర్‌నగర్ లోని వివిఎం హైస్కూల్‌లో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని విద్యార్థులు అద్భుతమైన ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సాయి గాయత్రి విద్యాలయ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ, పిల్లల్లో ప్రతిభను వెలికి తీయడమే మా పాఠశాల యొక్కముఖ్య ఉద్దేశమని,పిల్లలను ప్రతి పాల్గొనే విధంగా విద్యార్థులను తయారు చేసి వారిలో ఉన్నటువంటి సృజనాత్మకతను బయటకు తీయడమే కాకుండా పిల్లల జ్ఞాపక శక్తిని మరింతగా పెంపొందించడానికి దోహదపడతాయని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయురాలు ఎస్ వాణి, పి రమాదేవి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 ..... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673